


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

సోమవారం| 29 డిసెంబరు 2025

పేజీలు 8


# ఈ బడులు..ఇంతేనా..!!


శింగవరంలో అసంపూర్తిగా గదుల నిర్మాణం

- నిధుల కొరతతో అసంపూర్తి భవనాలు
- మౌళిక సదుపాయాలను ఆమడ దూరం
- అసంపూర్తిగా నాడు..నేడు పనులు
- పిల్లలకు అందని స్వచ్ఛమైన త్రాగునీరు
- సర్కారు బడులకు తగ్గుతున్న ఆదరణ
- కూత వేటు దూరంలో జిల్లా కేంద్రం
- అటు వైపు చూడని జిల్లా యంత్రాంగం

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నిధుల కొరత వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలైన అదనపు తరగతి గదులు, తలుపులు, కిటికీలు, ఫ్యాన్లు, పారిశుద్ధ్య నిర్వహణకు నిధులు అందక విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వం ప్రారంభించిన నాడు నేడు పథకం మధ్యలో ఆగిపోవడంతో విద్యార్థులు శిధిలావస్తలో ఉన్న భవనాలలో బిక్కుబిక్కుమంటూ చదువుకోవాల్సి వస్తుంది. బాలికలకు వాష్‌రూమ్‌ల వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. వివరాల్లోకి వెళ్లితే నంద్యాల జిల్లా బండిఆత్మకూరు పరిధిలోని కడమలకాల్వ గ్రామంలోని ప్రాధమిక స్పెషల్ పాఠశాలలో గత ప్రభుత్వం నాడు నేడు పథకం ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేసింది.

మిగతా 2లో


కడమలకాల్వలోని పాఠశాలకు రంగు వేయని దుస్థితి


తరగతి గదిలో సీలింగ్ పరిస్థితి


కడమలకాల్వలో అసంపూర్తిగా ఉన్న తరగతి గది

### ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు

# డిఐజిగా పదోన్నతి



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఎస్పీ నుండి డిఐజిగా పదోన్నతి పొందారు. రాష్ట్ర ప్రభుత్వం, డిజిపి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని పలువురు ఎస్పిలకు డిఐజిలుగా పదోన్నతులు కల్పించారు. అందులో భాగంగా ఆదివారం కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు డిఐజిగా పదోన్నతి కల్పించినట్లు జనరల్ సెక్రటరీ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అమరావతి నుండి ఉత్తర్వులు జారీ చేశారు. కర్నూలు ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న విక్రాంత్ పాటిల్ 2012 బ్యాచ్ తమిళనాడు క్యాడర్ ఐపిఎస్ అధికారిగా విధులు ప్రారంభించారు. ఏపిలో కీలక బాధ్యతలు నిర్వహించి డిఐజిగా పదోన్నతి పొందారు. విజయనగరం అదనపు ఎస్పీగా కెరియర్ ప్రారంభించి చిత్తూరు రైల్వే ఎస్పీగా విజయవాడ డిసిపిగా సేవలందించారు. పార్వతీపురం, కాకినాడ ఎస్పీగా పనిచేసి ఈ ఏడాది కర్నూలుకు ఎస్పీగా బదిలీపై వచ్చారు. ప్రస్తుతం డిఐజిగా పదోన్నతి లభించింది.

# జిల్లాలో రౌడీషీటర్ల ఏరివేత..!

- మరో ఇద్దరి పై జిల్లా బహిష్కరణ ఉత్వర్వులు జారీ
- కర్నూలు జిల్లా కలెక్టర్ డా.,ఏ.సిరి,ఎస్పీ విక్రాంత్ పాటిల్


మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పోలీస్ యంత్రాంగం రౌడీషీటర్ల ఏరివేతకు పూనుకుంది. గత 15రోజుల వ్యవధిలో ఇప్పటివరకు 5మందిని జిల్లా బహిష్కరణ చేశారు. నగరంలోని 4వ పట్టణ పోలీస్ స్టేషన్

మిగతా 2లో


మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఏ సిరి

### సచివాలయంలో

# సిబ్బంది కొరత..

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



మహానంది సచివాలయం

# కర్నూలులో యాంటీ కరప్షన్ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం

**కర్నూలు, మేజర్ న్యూస్ :** అవినీతి నిర్మూలనే లక్ష్యంగా పని చేస్తున్న నేషనల్ యాంటీ కరప్షన్ అండ్ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా తన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయాన్ని కర్నూలు నగరంలోని లక్ష్మీ నగర్‌లో ఆదివారం ఘనంగా ప్రారంభించింది. ఢిల్లీ నుండి విచ్చేసిన జాతీయ యువ అధ్యక్షులు ప్రవీణ్ రమేష్ పాటిల్ చేతుల మీదుగా ఈ కార్యాలయం ప్రారంభించబడింది. ఈ సందర్భంగా ఏపి రాష్ట్ర అధ్యక్షులు కె.వి.బి. నాయుడు, రాష్ట్ర

మిగతా 2లో


జ్ఞాపికను అందచేస్తున్న జాతీయ నాయకుడు

# హిందూ సమాజాన్ని జాగృతం చేయాలి


సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారులు

- శ్రీశైలం పబ్లిక్ స్కూల్‌లో హిందూ సమ్మేళన కార్యక్రమం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని సాయి బాబా నగర్‌లో ఉన్న శ్రీశైలం పబ్లిక్ స్కూల్‌లో హిందూ సమ్మేళన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రవచన కర్త హరిబాబు, ప్రధాన వక్త వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అనేక సంవత్సరాలనుంచి నిరంతరం శ్రమిస్తూ హిందూ సమాజాన్ని జాగృతం చేస్తూ ప్రతి ఒక్కరిలోనూ జాతీయ భావాలను నిర్మాణం చేస్తూ

మిగతా 2లో

సూర్య www.suryaa.com



# జిల్లాలో రౌడీషీటర్ల ఏరివేత..!



జిల్లా బహిష్కరణకు గురైన రౌడీషీటర్లు

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలోని షరీన్ నగర్‌లో నివాసముంటున్న వడ్డే రేవంత్ కుమార్, వడ్డే శివకుమార్‌లు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో వీరిద్దరిని ఆదివారం జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి జిల్లా బహిష్కరణ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రతిపాదనల మేరకు వడ్డే రేవంత్ కుమార్‌పై రౌడీషీట్ నెంబర్ 387, వడ్డే శివకుమార్‌పై రౌడీషీట్ నెంబర్ 388లు ఉండడంతో వారి క్రిమినల్ రికార్డులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు చెడు నడత కలిగిన ఐదుగురు రామాంజనేయులు, పటాన్ ఇమ్రాన్‌ఖాన్, వడ్డే తులసి కుమార్‌లతో పాటు వడ్డే రేవంత్ కుమార్, వడ్డే శివకుమార్‌లను జిల్లా బహిష్కరణ చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎవరైనా రౌడీయిజంతో అరాచక శక్తులుగా మారి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే వారిపై జిల్లా బహిష్కరణతో పాటు పిడి యాక్ట్ కేసు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. కావున రౌడీషీటర్లు మంచిగా, ప్రశాంతంగా బుద్ధిగా జీవించాలన్నారు. చెడునడత కలిగిన చాలామంది పేర్లు జిల్లా బహిష్కరణ పరిశీలనలో ఉన్నాయని, మంచి ప్రవర్తనతో జీవించాలని ఎస్పీ హెచ్చరించారు.

## కర్నూలులో యాంటీ కరప్షన్ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి రోజా షేక్ మరియు ఏపి ఇన్చార్జి టి.జె. ప్రకాశరావులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యా లయ ప్రారంభోత్సవం అనంతరం నగరంలోని టీజీ లక్ష్మీ కళ్యాణ మండపంలో భారీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జాతీయ యువ అధ్యక్షులు ప్రవీణ్ రమేష్ పాటిల్ మాట్లాడుతూ, గడిచిన 15 ఏళ్లుగా డాక్టర్ రాజేష్ శుక్లా గారి సారథ్యంలో ఈ సంస్థ దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో విస్తరించిందని తెలిపారు. ప్రస్తుతం ఈ కమిటీలో 13,000 మంది ప్రాథమిక సభ్యులు, 50,000 మందికి పైగా సాధారణ సభ్యులు అవినీతిపై పోరాడుతున్నారని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా ప్రతి జిల్లాలోనూ కమిటీలను బలోపేతం చేస్తామని వెల్లడించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కె.వి.బి. నాయుడు మాట్లాడుతూ సమాజంలో పాతుకుపోయిన అవినీతిని అంతం చేయడమే తమ సంస్థ ప్రధాన ఉద్దేశమని వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా సామాన్య ప్రజలకు చేరేలా కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుందని స్పష్టం చేశారు. మహిళల పట్ల జరుగుతున్న అకృత్యాలపై పోరాడుతూ, బాధితులకు అండగా ఉండటమే కాకుండా పోలీసు యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ సామాజిక భద్రతకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అవినీతి రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు.

# సచివాలయంలో సిబ్బంది కొరత..

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది గ్రామంలోని సచివాలయంలో సిబ్బంది కొరత నెలకొంది. మహానంది గ్రామంలో మహానంది పుణ్యక్షేత్రం ఉంది. ఈ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ లేకపోవడంతో పలు జిల్లాల నుంచి వచ్చి వివాహం చేసుకునే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సచివాలయంలో కేవలం విఏఓ, వెల్ఫేర్ ఆఫీసర్, హెల్త్ డిపార్ట్మెంట్ వారు మాత్రమే ఉన్నారు. మిగితా సిబ్బంది లేకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వానికి సంబంధించి వచ్చే పథకాలపై సచివాలయంలో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇక్కడ డిజిటల్ అసిస్టెంట్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివాహ రిజిస్ట్రేషన్లు సచివాలయంలో చేసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. మహానంది పుణ్యక్షేత్రంలో ప్రతి నిత్యం వివాహాలు జరుగుతుంటాయి. ఇక్కడ డిజిటల్ అసిస్టెంట్ లేకపోవడంతో వివాహం రిజిస్ట్రేషన్ చేసేవారు లేక పలు జిల్లాల నుంచి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ పని చేస్తున్న డిజిటల్ అసిస్టెంట్‌కు పదోన్నతిపై బదిలీ అయ్యారు. అధికారులు ఈ సచివాలయానికి డిజిటల్ అసిస్టెంట్‌ను నియమించి ప్రజలకు సేవలు అందించే సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు. ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని కోరుతున్నారు.

## హిందూ సమాజాన్ని జాగృతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నేడు 100వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా హిందూ సమ్మేళనాన్ని నిర్వహించాలని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి తలపెట్టిందని అన్నారు. సాయిబాబా నగర్, దేవనగర్, టీచర్స్ కాలనీ, శ్యాంనగర్‌లలో ఉన్న వందలాది కుటుంబాలతో ఈ కార్యక్రమం జరిగిందని అన్నారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వీరేందర్, వెంకటయ్య, పుల్లయ్య, పాఠశాల హెచ్ఎం మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమరివీడులో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గోనెగండ్ల మండల పరిధిలోని పెద్దమరివీడు గ్రామంలో దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వీరేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ దివంగత నేత మాజీ మంత్రి బీవీ మోహన్‌రెడ్డి స్మారకార్థం ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్రికెట్ పోటీలు జనవరి 1వ తేదిన పెద్దమరివీడు గ్రామంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన ప్రథమ విజేతకు రూ. 30,000, ద్వితీయ బహుమతి రూ.20,000 అందజేస్తున్నట్లు తెలిపారు. పాల్గొనే క్రీడాకారులు ప్రవేశ రుసుము రూ.1000 చెల్లించి తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. ఇతర - వివరాలకు 9959790205లను సంప్రదించాలని కోరారు.

# ఈ బడులు.. ఇంతేనా..!!

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఈ పనులు మధ్యలోనే ఆగిపోవడంతో పాఠశాల గదులకు సిమెంట్ పూసి వదిలేశారు. అసంపూర్తిగా ఉన్న పాఠశాలలో గదులలో బిక్కుబిక్కుమంటూ విద్యార్థిని విద్యార్థులు చదువుకోవాల్సి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని ఉత్తర్వులు జారీ చేసినప్పటికి కింది స్థాయి అధికారులు మాత్రం ఆ ఉత్తర్వులను పెడచెవిన పెడుతున్నారు. మధ్యాహ్న భోజనం సమయంలో కనీసం త్రాగడానికి నీరు లేకపోవడంతో కలుషితమైన నీరు తాగాల్సి వస్తుంది. మండల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో కనీసం తాగేందుకు స్వచ్ఛమైన నీరు లేకపోవడంతో విద్యార్థుల అగచాట్లు అగమ్యగోచరంగా ఏర్పడ్డాయి. కడమలకాల్వ పాఠశాలలో నాడు నేడు పథకం ద్వారా పిల్లలకు త్రాగునీరు అందించడానికి కుళాయిలు ఏర్పాటు చేశారు. కానీ వాటిలో నీరు రావడం లేదు. ఇదే పరిస్థితి మండలంలోని మరికొన్ని పాఠశాలల్లో కనిపిస్తుంది.

**పాఠశాల చుట్టూ పారిశుద్ధ్య లోపం :** ప్రాథమిక పాఠశాల చుట్టూ ప్రహరీగోడ లేకపోవడంతో పారిశుద్ధ్య లోపం అద్దం పట్టినట్లుగా ఉంది. చుట్టుపక్కల ప్రాంతాల వారు తమ ఇండ్లలో నుంచి చెత్త మొత్తం పాఠశాల సమీపంలో వేయడంతో పాఠశాల విద్యార్థులు రోగాల బారినపడే అవకాశం ఉందని తల్లిద ండ్రులు ఆందోళన చెందుతున్నారు. అంతే కాకుండా ఊరికి చివరన ఉండటంతో విషపూరితమైన సర్పాల ద్వారా ఇబ్బందులు ఎదురవుతారని భయపడుతూ పిల్లలకు బడికి పంపిస్తున్నారు.

**అసంపూర్తిగా తరగతి గదులు :** మండల పరిధిలోని శింగవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ప్రభుత్వం హయాంలో నాడు నేడు పథకం ద్వారా అదనపు తరగతి గదులకు నిధులు మంజూరయ్యాయి. అయితే తరగతి గదులు పూర్తికాక మధ్యలోనే ఆగిపోవడంతో విద్యార్థులకు తరగతి గదులు లేక ఇరుకైన ప్రదేశంలోనే విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశలకు ప్రహరీగోడ లేకపోవడంతో రాత్రిళ్ల సమయాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు అసంపూర్తి భవనాలకు నిధులు మంజూరు చేసి పాఠశాల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**ఎంఈఓ మోహన్ రెడ్డి :** నాడు నేడు పథకం ద్వారా ప్రారంభించిన పనులు కొన్ని పాఠశాలల్లో నిధులు సరిపోక అసంపూర్తిగా మిగిలాయి. అంతే కాకుండా కొన్ని కొన్ని పాఠశాలల్లో నిధులు ఉన్నప్పటికి ఉన్నత అధికారుల ఆదేశాలు రాకపోవడంతో పనులు ఇంకా ప్రారంభించలేదు. ఉన్నత అధికారులు ఆదేశానుసారం పనులు ప్రారంభిస్తాము.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా క్రీడల్లో రాణించాలని రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెంకట బసవరావు పేర్కొన్నారు. విజయవాడ , రాజమండ్రి వేదికగా జనవరి 5న ప్రారంభం కానున్న దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనబోయే రాయలసీమ యూనివర్సిటీ జట్టు సభ్యులను ప్రోత్సహించేందుకు ఆదివారం స్థానిక రామకృష్ణా డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగారాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెంకట బసవరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విజయకుమార్ నాయుడులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృఢత్వాన్ని ఇస్తాయని అన్నారు. రాబోయే పోటీలలో క్రీడాస్ఫూర్తితో ఆడి మన రాయలసీమ యూనివర్సిటీకి మంచి గుర్తించి తీసుకురావాలని అన్నారు. క్రీడాకారులకు ఎల్లప్పుడు తమ సహకారం ఉంటుందని తెలిపారు. అనంతరం



స్పోర్ట్స్ కిట్లను అందజేస్తున్న దృశ్యం

రాయలసీమ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ డా.కెవి శివకిషోర్ క్రీడాకారులకు సూచనలు ఇచ్చారు. అలాగే రామకృష్ణా విద్యా సంస్థల డైరెక్టర్ హేమంత్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ కెబివి సుబ్బయ్యలు క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణా డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ విజయకుమారి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం


హెచ్ కైరవాడలో హెల్త్ సెంటర్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న టీడీపీ నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వంలోనే గ్రామీణా ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని టీడీపీ మండల కన్వీనర్ తిరుపతయ్యనాయుడు, హెచ్ కైరవాడి సహాకార సంఘం అధ్యక్షుడు తిమ్మారెడ్డి, మండల కార్యదర్శి రాజేష్ అన్నారు. హెచ్ కైరవాడి గ్రామం నందు రూ.30 లక్షలతో నిర్మాణ పనులు చేపడుతున్న హెల్త్ సెంటర్కు నాయకులు ఆదివారం భూమిపూజ చేసి పనులను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈపనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే కూటమీ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెలుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రమణచౌదరి,రంగస్వామినాయుడు, ఎస్సీ సెల్ మండలనాయకుడు పెద్దయ్య,అబుబకర్, నైమురాజు, రాంపురం రఫీక్, రమేష్నాయుడు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోనెగండ్ల బస్సెల్టర్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని బస్సెల్టర్లో నెలకొన్న పలు సమస్యలను ఆర్టీసీ అధికారులు వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కాశీంవలి, గోనెగండ్ల మండల అధ్యక్షుడు గోనెగండ్ల కాశీంవలి, ఎన్ఎస్ఈయూఐ జిల్లా అధ్యక్షడు వీరేష్ యాదవ్ కోరారు. ఆదివారం ఎమ్మిగనూరు ఆర్టీసీ డీవో మేనేజర్ మద్దిలేటి నాయుడుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోనెగండ్ల బస్సెల్టర్లో ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు బాత్రూమ్స్, తాగునీటి కోళాయిలు లేక పోవడం తో మహిళలు, వృద్ధులు, పిల్లలు చాల ఇబ్బందులు పడుతున్నారని బస్సెల్టర్లో ప్రయాణికులు కూర్చోడానికి కూడా కనీస సౌకర్యాలు కూడా లేవని వారు ఆరోపించారు. ప్రభ త్వాలు మారుతున్నా నాయకులు మారుతున్న గోనెగండ్ల ప్రయాణికుల కష్టాలు మాత్రం మారడం లేదన్నారు. ఇప్పటి కైన అధికారులు సలబ్ కాంపెక్ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉసేని, బజారి, రఫీ, దస్తగిరి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం

**పాములపాడు మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ షా అలీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నందికొట్కూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తేనె నాగరాజు అధ్యక్షత వహించారు.ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి, కాంగ్రెస్ జెండా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తేనె నాగరాజు మాట్లాడుతూ, 1885 డిసెంబర్ 28న ముంబైలోని గోకుల్దాస్ తేజపాల్ కళాశాలలో ఉమేష్ చంద్ర బెనర్జీ నాయకత్వంలో 72 మంది సభ్యులతో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్‌శాస్త్రి లాంటి మహానేతల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ద్వారా భారత రాజ్యాంగాన్ని దేశ ప్రజలకు అందించిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు.141 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ సుమారు 50 ఏళ్లపాటు అధికారంలో ఉండి దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజా సంక్షేమం, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు కృషి చేసిందన్నారు. భారీ పరిశ్రమలు, ప్రాజెక్టుల స్థాపన ద్వారా సంపద సృష్టించి, భారతదేశానికి ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపును తీసుకొచ్చిందని అన్నారు. దేశ ప్రజల



భద్రత, అభివృద్ధి కోసం 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు ఉస్మాన్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఎంపీ మద్దిలేటి సుంకన్న గౌడ్, జూపాడు బంగ్లా నాయకులు షేక్ వలి, మౌలాలి కొత్తపల్లి మండల అధ్యక్షులు అత్తఉల్లాహ్, జిల్లా కార్యదర్శి ఎం. సికందర్, నందికొట్కూరు అధ్యక్షులు మనోహర్, పట్టణ అధ్యక్షులు ఇంతియాజ్, తిరుతయ్య, సయ్యద్ మూర్తుజా, దూద్ పీర్, ప్రసాద్ నారాయణ, దూదేకుల ముత్తు, ఈసాక్, ఆశ్రఫ్ అలీ, సద్దాం తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అక్షరాల అమృత ధార తెలుగు భాష

**-ఘనంగా మాతృభాషా పరిరక్షణ సమితి 'వింశతి' వార్షికోత్సవ వేడుకలు**
**-రాయలసీమ కావ్య సముద్ర మథనం, పింగళి సూరన పుస్తకావిష్కరణ**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** తెలుగు భాషా సౌరభాన్ని, సాహిత్య సంపదను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పలువురుసాహితీవేత్తలుపేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని శ్రీశైల పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం మాతృభాషా పరిరక్షణ సమితి 20వ (వింశతి) వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సమితి అధ్యక్షులు డా.దీవి హయగ్రీవాచార్యులు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్యఅతిథులుగాచంద్రశేఖర కల్కూర, జె.ఎస్.ఆర్.కె. శర్మ హాజరై మాట్లాడారు. తెలుగు భాషను కాపాడుకోవడమే కాకుండా, సాంస్కృతిక కళారూపాలను నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.?ఈ సందర్భంగా సాహితీవేత్త జె.ఎస్.ఆర్.కె. శర్మ రచించిన 'రాయలసీమ కావ్య సముద్ర మథనం', 'పింగళి సూరన సాహితీ వైభవం' పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ గ్రంథాలను ప్రముఖ వైద్యులు ఎన్.సి. లక్ష్మయ్య, పాండురంగారావులకు అంకితమిచ్చారు. అనంతరం జరిగిన సాహితీ సదస్సులో భాషాభివృద్ధికి తక్షణమే విధివిధానాలు రూపొందించాలని తీర్మానించారు. 'తేనె లొలికే తెలుగు' కవిసమ్మేళనంలో పలువురు కవులు తమ కవితలతో అలరించారు. కార్యక్రమంలోదేశం సులోచన, డా.రవీంద్రనాథ్, అన్నెం శ్రీనివాసరెడ్డి, బెక్కెం రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# కన్నడ విద్యార్థులకు ప్రభుత్వం ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** ఆదోని డివిజన్ పరధిలోని గడినాడ భాగంలో కన్నడ చదవుతున్న కన్నడ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు శాతం రిజర్వేషన్‌ను కల్పించాలని టీడీపీ సీనియర్ నాయకుడు శివప్రకాశ్ నాగలికర్ ఆదివారం ప్రభుత్వాన్ని కోరారు.డివిజన్ పరధిలోని గడిభాగంలోని ప్రభుత్వ కన్నడ విద్యాలయాలు ఏన్నో ఉన్నాయన్నారు.మాతృ బాషం కావడంతో పిల్లల తల్లిదండ్రులు కన్నడ పాఠశాలలో చదవిస్తున్నారని అన్నారు.పాఠశాలల అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వార 56 మంది కన్నడ టీచంలను నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలను తెలిపారుఆయితే కన్నడ చదువుతున్న విద్యార్థులకు భవిష్యత్తులు ఉద్యోగ అవకాశాలకు అయితే,వివిధ రంగాల్లో ఫోస్టులను దక్కించుకునేందుకు ప్రభుత్వం కన్నడ విద్యార్థులకు కచ్చితంగా ఐదు శాతం రిజర్వేషన్‌ను కల్పించాలని కోరారు.కన్నడ పాఠశాలల అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తున్నట్లు చెప్పారు.హొళగుంద మండలం వందవాగలి గ్రామంలో కన్నడ పాఠశాలను నిర్మించడానికి



నాయకులను సన్మానం చేస్తున్న దృశ్యం

స్థలం కావాలంటే మా బావమరది అయిన సంతేకూడ్లురు ఎన్.విజయ్‌కుమార్ (ఎస్ఎంవిటి) రెండు ఎకరాల స్థలాన్ని విరాళంగా ఇచ్చిన విషయం గుర్తు చేశారు.అలాగే చాలా మంది దాతలు వారి వారి ప్రాంతాలో పాఠశాల నిర్మాణం కోరకు స్థలాలను అందించారన్నారు.కన్నడను ఉళసి,కన్నడను బెళసి అనే నినాదంతో పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.ఈ సందర్భంగా వారికి వందవాగలి గ్రామస్తులు,ఇతరులు ఘనంగా సత్కరించారు.

# నాటకం నడుస్తున్న చరిత్రకు దర్పణం



**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** సాంఘీక నాటకం నడుస్తున్న చరిత్రకు దర్పణమని, వర్తమాన సమాజ సమస్యలను బయటకు తీసుకురావడంలో దోహదం చేస్తుందని టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య అన్నారు. ఆదివారం రాత్రి కాకినాడ ఎస్వీ రంగారావు కల్చర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆచమనం నాటక ప్రదర్శన జరిగింది. అంతకుముందు తణుకు పట్నానికి చెందిన పడాల జ్యోత్స్న సంగీత విభావరి ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కళాకారులను సత్కరిస్తూ ప్రతినెల చివరి ఆదివారం సాంఘీక నాటక ప్రదర్శనకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సమాజాన్ని ఆహ్వానించి నిర్వహిస్తున్నామని పత్తి ఓబులయ్య తెలిపారు అంతకుముందు ఇటీవల డాక్టరేట్ అందుకున్న నవీన్, గాయని పడాల జోష్ణతో పాటు ఆచమనం నాటక రచయిత వెంకన్న బాబును టీజీవి కళాక్షేత్రం ఆధ్వర్యంలో సత్కరించారు. అనంతరం ఎస్వీ రంగారావు కళాశాల వంటి కాకినాడ కళాకారులు మధ్యతరగతి కుటుంబం పిల్లల చదువులు అప్పులు సమస్యల మీద 'ఆచమనం' నాటకాన్ని ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో కళాక్షేత్రం కార్యదర్శి యాగంటి ఈశ్వర్ సభ్యులు సివిరెడ్డి రాజారత్నం శ్రీనివాసరెడ్డి వాల్మీకి రాముడు బాల వెంకటేశ్వర్లు గాండ్ల లక్ష్మన్న కె.వి రమణ కే శివయ్య మున్సిపల్ మేనేజర్ చిన్న రాముడు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు గ్రామ సమీపంలో నేషనల్ హైవే 340 సి రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో జమీర్ పాషా అనే వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం జరిగింది స్థానికులు తెలిపిన వివరాల మేరకు బి తాండ్రపాడుకు చెందిన జమీర్ పాషా ఆత్మకూరు నుండి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి



వెళ్తుండగా ముందుగా వెళుతున్న ఎద్దుల బండిని ఢీకొన్నాడు ఈ ప్రమాదంలో అతనికి కాలు విరిగింది విషయం తెలుసుకున్న ఎస్ఐ తిరుపాలు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు గాయాలైన వ్యక్తిని అంబులెన్స్ లో నందికొట్టుకు తరలించగా రథమ్మ చికిత్సలు చేసి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# గుండెపోటుతో రేషన్ డీలర్ల సంఘం ప్రెసిడెంట్ మృతి



డీలర్ లక్ష్మన్న (ఫైల్‌ఫోటో)

**దేవనకొండ ,మేజర్ న్యూస్ :** దేవనకొండ మండలంలోని రేషన్ డీలర్ల సంఘం ప్రెసిడెంట్ డీలర్ బత్తిన లక్ష్మన్న (52) గుండె పోటుతో మృతి చెందిన సంఘటణ ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఆదివారం ఉదయం రొమ్ములో నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించామని అయితే అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పడం జరిగిందన్నారు.విషయం తెలుకున్న ఆయా పార్టీల నాయకులు మండలంలోని డీలర్లు మృతుడికి నివాళులు అర్పించి కుటుంబాన్ని ఓదార్చారు.డీలర్లకు ఏ సమస్య వచ్చినా లక్ష్మన్న వెంటనే స్పందిస్తూ తన వంతుగా కృషి చేసేవారని పార్టీలకతీతంగా అందరితో కలియతిరుగుతూ మంచి మనిషిగా గుర్తింపు పొందారని పలువురు డీలర్లు ఆవేధనను వ్యక్తం చేశారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**గూడూరు, మేజర్ న్యూస్ :** గూడూరు శివారులోని లచ్చమ్మ గుడి సమీపంలో గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు గూడూరుఎస్సై రాజా కుళ్లాయప్ప పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని కర్నూలు రహదారి వైపు పెద్ద కాలువ సమీపంలోని వ్యవసాయ భూమిలో ఆదివారం సాయంత్రం గుర్తుతెలియని శవం లభ్యమయ్యిందని గత కొన్ని రోజులుగా దుర్వాసన వస్తుండడం గమనించిన రైతులు గుర్తు తెలియని శవాన్ని గుర్తించి వెంటనే గూడూరు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చారన్నారు. పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ఎస్సై దర్యాప్తు చేపట్టారు.మృతి చెందిన వ్యక్తి ?వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.



మృతిచెందిన గుర్తుతెలియని వ్యక్తి

# ట్రాక్టర్‌ను ట్రావెల్ బస్సు ఢీ

**-వ్యక్తిమృతి - ఇద్దరికి తీవ్ర గాయాలు**

**ఆస్పరి,మేజర్ న్యూస్:** ట్రాక్టర్‌నుట్రావెల్ బస్సు ఢీకొడనంతో వ్యక్తి మృతి చెంది ఇద్దరికి తీవ్ర గాయలైన సంఘటన ఆదివారం తెల్లవారుజామున ఆస్పరిమండల పరిధిలో బిణిగేరి సమీపంలో ఆదివారం చోటు చేసుకొంది. బండల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను ట్రావెల్ బస్సు ఢీకొనడంతో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు తగిలాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం ఎనగండ్ల గ్రామంలోని బండలు లోడు ట్రాక్టర్ ఎత్తుకొని కౌతాళం మండలంలోని గ్రామాలకు తీసుకెళ్తూ, న ల్లబండలను విక్రయించేవారు. ఆదివారం తెల్లవారుజామున ఏపి39 యుబి 6774గల ట్రాక్టర్‌ను ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ట్రావెల్ బస్సు నెం. ఏఆర్ 01జె1555 బస్సు ఢీకొనడంతో బండల లోడ్ మీద ఉన్న ట్రాక్టర్ ముద్దవరం చిన్న మద్దిలేట్‌కు బండలు మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి గాయాలు కావడంతో ఆదోని ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆదోని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సిఐ గంగాధర్ తెలిపారు.







మృతుడు (ఫైల్‌ఫోటో), బస్సు, ట్రాక్టర్

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**

జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్‌ల పరిధిలో ఉన్న పోలీసు స్టేషన్‌లలో పోలీసులు రౌడీ షీటర్లు, నేర చరిత్ర గలవారు, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కౌన్సిలింగ్ ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. రౌడీ షీటర్లు, నేర చరిత్ర గలవారు, చెడు నడత కలిగిన వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలని పోలీసులు సూచించారు. నేర ప్రవృత్తికి స్వస్తి పలికి అసాంఘిక కార్యకలాపా లకు దూరంగా ఉండాలని తెలిపారు. నిరంతరం మీపై నిఘా ఉంటుందని తెలిపారు. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సూర్య www.suryaa.com
సోమవారం। 29 డిసెంబరు 2025

# 30న వైకుంఠ ఏకాదశి వేడుకలు


పూజలందుకుంటున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాల్వ గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 30 వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి దర్శనం కల్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వేకు జామున నుంచి స్వామి వారికి అభిషేకాలు ప్రత్యేక అలంకరణ వైకుంఠ ద్వార దర్శనం, సుప్రభాత సేవ, సహస్రనామార్చన తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని భక్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

## వైసీపీ వారి ఉచిత కంటి వైద్య శిబిరాలు ఎక్కడ..?

**- ఏడాది పొడవునా ఉచిత వైద్య శిబిరాలు అన్నది వట్టి మాటేనా**

**కోడుమూరు, మేజర్ న్యూస్:** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గూడూరులో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కోడుమూరు వైసిపి ఇన్చార్జ్ ఆదిమూలపు సతీష్ ప్రారంభించారు. అంతేకాకుండా ఒక అడుగు ముందుకేసి జగన్ చేతుల మీదుగా సంవత్సరం అంతా కోడుమూరు నియోజకవర్గం లో ప్రతిరోజు ఉచితకంటివైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని బ్రోచర్లు కూడా విడుదల చేయించారు. గూడూరులో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి మమ అనిపించారు. ఎంతమందికి కంటికి ఆపరేషన్లు చేయించారన్న విషయం కూడా తెలియదు. సంవత్సరం పాటు ఒక్క రోజు కూడా గ్యాప్ లేకుండా ప్రతిరోజు నియోజకవర్గంలో ఏదో ఒకచోట ఉచితంగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఏ గ్రామంలో కూడా వైద్య శిబిరం ఏర్పాటు చేయలేదు. కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయకపోవడంపై వైసీపీ శ్రేణులు, నియోజకవర్గ ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారు. వైసీపీ ఇన్చార్జి సంవత్సరమంతా కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నది కేవలం మాటలకే పరిమితమా చేతల్లో చూపించడం లేదా అన్నది నియోజకవర్గ ప్రజల ప్రశ్న.

## శ్రీ శాంతినికేతన్ స్కూల్లో ఘనంగా 'ఇన్వెస్టిచర్ సెర్మనీ'




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు చిన్నతనం నుంచే బాధ్యతలను స్వీకరిస్తూ ఉత్తమ నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని నంద్యాల ఎంపీ డాక్టరు బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. పట్టణంలోని క్రాంతినగర్‌లోని శ్రీశాంతినికేతన్ సీబీఎస్ఈ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఇన్వెస్టిచర్ సెర్మనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాలఅధినేత సూర్యదేవర సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 'వందేమాతరం' గేయ రచన 150 వసంతాల వేడుకలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడాక్టర్ బైరెడ్డి శబరిమాట్లాడుతూ..విద్యార్థి దశలో పొందే నాయకత్వ బ్యాడ్జి అధికారం కాదని, అదొక గొప్ప బాధ్యత అని పేర్కొన్నారు. నిబద్ధతతో పనిచేస్తే ఎవరైనా ఉన్నత స్థాయికి ఎదగవచ్చునని, వందేమాతరం గేయం ప్రతి భారతీయుడిలో దేశభక్తిని నింపుతుందని కొనియాడారు. అనంతరం పాఠశాల నాయకులకు ఆమె బ్యాడ్జీలు ధరింపజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. పాఠశాల అధినేత సుధాకర్ మాట్లాడుతూఎంపీ శబరిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నృత్యాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా గరీబ్ నవాజ్ ఉరుసు సందర్భంగా అన్నదాన కార్యక్రమం


ఫాతేహాలు చేస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** హజరత్ సయ్యద్ ఖాజా మొయినుద్దీన్ (అజ్మీర్) స్వాముల వారి 814వ ఉరుసు సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని మినీ ఆటో నగర్ ఏరియాలో 'ఆషిక్-ఏ-గరీబ్ నవాజ్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా తాజుద్దీన్ సాహెబ్ చేత ప్రత్యేక ఫాతేహాలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించా రు. ఈ కార్యక్రమంలో రెహమాన్, రహమతుల్లా, ఇనాయత్, మెకానిక్ సాదిక్, నూర్బాషా, పెయింటర్ ఫయాజ్, సాయిఫుల్లా, అమన్, మెకానిక్ మోహన్, సలీమ్, అబ్దుల్లా, టింకర్ బాషా, ఆటో నగర్ సభ్యులందరు పాల్గొన్నారు.

## నేరప్రవృత్తికి పాల్పడితే జిల్లా బహిష్కరణ తప్పదు

**:- ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :**
రౌడీషీటర్లు నేరప్రవృత్తికి పాల్పడితే జిల్లా బహిష్కరణ తప్పవని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లు, నేరచరిత్ర గల వారికి, చెడునడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాలి

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** హిందూ ధర్మాన్ని పరిరక్షించుకుందామని శాంతానంద ఆశ్రమ స్వామీజీ శ్రీశ్రీశ్రీ గురుసే వానంద స్వామీజీ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో జీవేశ్వర హిందూ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ శాంతానంద ఆశ్రమ స్వామి శ్రీ గురుసేవానంద స్వామీజీ, ఆర్ఎస్ఎస్ విభాగ సంపర్క్ ఆళ్లగడ్డ కాశీభట్ల శివప్రసాద్ రిటైర్డ్ జడ్జి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి హిందువు మేల్కొని పాటుపడాలని హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలని వారన్నారు. ముందుగా పిల్లలతో హిందూ ధర్మంపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పిల్లల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నన్నూరు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు,గ్రామంలోని హిందూప్రజలు పాల్గొన్నారు.


పిల్లలను అభినందిస్తున్న శ్రీ శాంతానంద ఆశ్రమ స్వామి గురుసేవానంద స్వామీజీ

## శ్రీమద్దిలేటిస్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు అందచేసిన ఎమ్మెల్యే కోట్ల



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి మహోత్సవాలను పురస్కరించుకొని బేతంచెర్ల మండలంలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామ సమీపంలో వెలసిన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీ ఘన మద్దిలేటి స్వామి అమ్మవార్లకు డోన్‌ఎమ్మెల్యేకోట్లజయసూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వారి రాకకు ఆలయ ఉప కమిషనర్ ఈఓ ఎం.రామాంజనేయులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆలయ వేద పండితులు ప్రత్యేక పూజలు కుంకు మార్చన, అభిషేకం,మహా మంగలహారతితో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై ఆలయ అధికారులతో చర్చించారు. ఉత్తర ద్వారా దర్శనానికి భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక క్యూ లైన్లు, త్రాగునీటి వసతి, మొదలైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

## అబాకస్ జిల్లా స్థాయి పోటీలలో ఎఫ్ఆర్ విద్యార్థుల ప్రతిభ..



బహుమతులు సాధించిన విద్యార్థులు

**దేవనకొండ ,మేజర్ న్యూస్ :** అబాకస్ వేదిక్ మాథ్స్ జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో దేవనకొండ ఎఫ్ఆర్ హైస్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచి బహుమతులు గెలుపొందినట్లు కరెస్పాండెంట్ రఘునాథ్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మిగనూరు నలంద జూనియర్ కళాశాలలో ఆదివారం జరిగిన అబాకస్ వేదిక్ మాథ్స్ జిల్లా స్థాయి పోటీలలో మా హైస్కూల్ విద్యార్థులు ఎస్ సాధిక్ అలీ మొదటి బహుమతి సాధించారని అలాగే అబాకస్ సీనియర్ లెవెల్‌లో ఎస్ రెహెనా మరియు స్టార్ లెవెల్‌లో బి దర్శన్ మొదటి బహుమతులు సాధించడం జరిగిందన్నారు. స్కూల్ తరపున బహుమతులు సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఉచ్చీరప్ప మరియు హైస్కూల్ సిబ్బంది ఎస్ ఎండి భాష,పి శ్రావణి,పరమేశ్,హేమలత,బద్రునిషాతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు,మండల ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# నాలెడ్జ్ సెంటర్‌ను స్వాగతిస్తున్నాం

**-వైద్యశాల మెడికల్ కళాశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పిటి సాయి ప్రదీప్**


మాట్లాడుతున్నడైరెక్టర్ పిటి సాయి ప్రదీప్

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** నగరంలోని మెడికల్ కళాశాల ఆవరణలో నాలెడ్జి సెంటర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల మెడికల్ కళాశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌పిటి సాయిప్రదీప్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కర్నూలులో వైద్యం అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర మంత్రి టీజీ భరత్‌తోనే సాధ్యమని కొనియాడారు. రూ. 50 కోట్ల వ్యయంతో పూర్వ విద్యార్థులు ఈనాలెడ్జి సెంటర్‌ను ఏర్పాటు చేయడం శుభసూచకమ ని తెలిపారు. ఈ సెంటర్ ఏర్పాటుకు ముందడుగు వేసిన ఎన్నారై పూర్వవైద్య విద్యార్థులకు ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశా రు. వైద్యశాల మెడికల్ కళాశాల రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలను తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో కీలక పాత్ర మన మంత్రి టీజీ భరత్‌కే దక్కుతుందన్నారు. కేఎంసీ కళాశాల అభివృద్ధి చెందేందుకు స్వచ్ఛంద సంస్థలు ముం దుకు వచ్చి అభివృద్ధిలో భాగస్వామి కావాలని, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని తెలియజేశారు.

# తెలుగుదేశంపార్టీలోకి చేరిక

**– కందుకూరు నుండి 50కుటుంబాలు చేరిక**

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కందుకూరు గ్రామం నుండి వైకాపా పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశంపార్టీలోకి ఆదివారం చేరడం జరిగింది. కందుకూరు గ్రామం నుండి దాదాపుగా 50కుటుంబాలు తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో చేరారు. నారాయణ, జగదీష్, రాజోళిబండ రాజ్‌కుమార్, దేవేంద్రతోపాటు మరో 50కుటుంబాలు టిడిపిలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి తెలుగుదేశంపార్టీలోకి రాష్ట్రం మొత్తం పెద్దెత్తున చేరుతున్నారన్నారు. అలాగే కందుకూరు గ్రామం నుండి దాదాపుగా 50కుంటుబాలు పార్టీలోకి చేరారన్నారు. ప్రతి కార్యకర్తకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ప్రతి సంక్షేమ పథకం ప్రతి ఇంటికి అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వైకాపా పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు తెలుగుదేశం కండువా కప్పి రాఘవేంద్రరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కోసిగి మండలనాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, నర్సరెడ్డి, జా జ్ఞానేష్, తోవి రామకృష్ణ, అయ్యన్న, అరివిలి వీరేష్, కందుకూరు తెలుగుదేశం నాయకులు కురువ అయ్యన్న, రామిరెడ్డి, రామలింగ, కృష్ణయ్య పాల్గొన్నారు.


వైకాపా నుండి టిడిపిలోకి చేరిన వైకాపా నాయకులు

# తెలుగుదేశం పార్టీకి పునాదులు కార్యకర్తలే -ఎమ్మెల్యే బుడ్డా

**– ఉత్తమ కార్యకర్తలను అభినందిస్తు అవార్డులు అందజేసిన ఎమ్మెల్యే**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేసే కార్యకర్తలే పార్టీకి పునాదులని శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే బుడ్డా తన స్వగ్రామం వేల్పునూరులో ఉత్తమ కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారిని సన్మానించి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 18 నెలల్లో వివిధ సంక్షేమ పథకాలతో ప్రజలను ఎనలేని సేవలందించిందని ఇది కార్యకర్తల చనువేనని అన్నారు. పార్టీకోసం పనిచేసే ప్రతి కార్యకర్తలకు టిడిపి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నిర్విరామంగా పనిచేసిన కార్యకర్తలను ఉత్తమ కార్యకర్తలుగా గుర్తించి వారిని ప్రోత్సహిస్తు ఉత్తమ కార్యకర్త అవార్డు అందజేయడం జరిగిందన్నారు. పార్టీ జెండాను మోస్తు పార్టీ దిశా నిర్దేశాలను సూచించే దిక్సూలు కార్యకర్తలేనని వారిని గౌరవించి వారి కుటుంబాలకు అండగా నిలవడం ఒక్క చంద్రబాబుకే సాధ్యమని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో అహర్నిశలు పార్టీకోసం పాటు పడిన కార్యకర్తలను జగన్ ఏనాడు పట్టించుకోలేదని, కనీసం


ఉత్తమ కార్యకర్తలకు అవార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రశంసించకపోవడం సిగ్గు చేటన్నారు. రాజకీయ లబ్దికోసం స్వలాభం కోసం అంద రిని వాడుకోవడం తప్పా వారికి అండగా నిలవడం చేతకాని పార్టీ ఉందంటే అది వైసిపినే అని అన్నారు. శవరాజకీయాలు చేస్తు గద్దెనెక్కాలను వైసిపి చూస్తుంటే కార్యకర్తలే పార్టీకి అధినేతలు అని ప్రకటించడం తెలుగుదేశం పార్టీకి దక్కిందని, వైసిపి అసత్య ప్రచారాలను తిప్పి కొడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రజల్లోకి మరింత సమర్ధవంతంగా తీసుకె ళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంగ రంగ వైభవంగా గోదాదేవి కళ్యాణోత్సవం

**ఆళ్లగడ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణము లోని కడప రోడ్డులో వెలసిన శ్రీ. శిల్పా వెంచర్ కాలనీలో ఆదివారం నాడు ధనుర్మాసంసందర్భంగా శ్రీ రంగనాథస్వామి , గోదాదేవి కళ్యాణ మహోత్సవంను వేద పండితులు, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయ ప్రధాన అర్చకులు భాగవతం వెంకటరంగా చర్యులు ఆధ్వర్యములో వేద మంత్రోచ్ఛరణల మధ్య, భక్తుల గోవింద నామస్మరణల మధ్య అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీస్వా




మి వారి కళ్యాణోత్సవంలో కందగట్ల అశోక్,ఉషాదంపతులు ,కుటుంబ సభ్యుల తో పాటు పెద్ద సంఖ్యలో శిల్పా వెంచర్ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు భాగవతంవెంకట రంగా చార్యులుమాట్లాడుతూ, తాను ఆళ్లగడ్డ పట్టణంలో ఈ సంవత్సరం ధనుర్మాసము సందర్భంగా ఇంటింట శ్రీ గోదాదేవి కళ్యాణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఆళ్లగడ్డపట్టణ శివార్లలో వెలసినశిల్పా వెంచర్లో ఆదివారం నాడు శ్రీ గోదా కళ్యాణోత్సవం జరిపినట్లు వేదపండితులు భాగవతం వెంకట రంగా చార్యులు వివరించారు.

# ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం- మంత్రి బిసి

**బనగానపల్లె, మేజర్ న్యూస్ :** ప్రజల నుంచి వచ్చిన వినతులను చిత్తశుద్ధితో పరిష్కరించి బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులను రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బీసీజనార్ధన్‌రెడ్డి ఆదేశించారు. నేటి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి వారి సమస్యలకు పరిష్కరించడం చూపడం జరిగింది. క్షేత్రస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనపై వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది.. ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా


ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న మంత్రి బీసీ

స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# నాణ్యతకు నామాలు..!!

**– నల్లమట్టి, నల్ల ఇసుక..నాసిరకం సిమెంట్‌తో సిసి రోడ్లు నిర్మాణం**
**– కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై ఇంజనీర్లు పర్యవేక్షణ**

**పత్తికొండ, మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా స్థానిక పట్టణంలో సిసి రోడ్లకు నిధులు మంజూరయ్యాయి. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ స్థానిక పట్టణంలోని రామదాసునగర్‌లో సిసిరోడ్లు, సైడ్ కాల్వలు నిర్మాణ పనులు చేపట్టారు. నిర్మాణంలో గ్రావెల్ ఎర్ర మట్టి వాడాల్సిన చోట నల్లమట్టి, నల్ల ఇసుక వాడుతూ, సిమెంట్ తగ్గించి నాసిరకం పనులు చేయడం వలన మున్నాళ్లకే పగళ్లు ఏర్పడడం,బూడిద పొడి వాడడంతో రోడ్డు నాణ్యత దెబ్బతిని కొంత కాలానికి కంకర తేలిపోవడం జరుగుతుంది. నాణ్యతగా పనులు చేయాల్సిన కాంట్రాక్టర్ నాణ్యతకు నామాలు పెడుతూ, ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. పనులుజరిగే ప్రదేశంలో పంచాయతీరాజ్ ఏఈ, సచివాలయం ఇంజనీర్ తప్పకుండా ఉండాలి, వీరిపై డివిజన్ ఇంజనీర్ పర్యవేక్షణ ఉండాలి, ప్రస్తుతం ఇటువంటి పరిస్థితి ఎక్కడ కనిపించడం లేదు. పర్యావేక్షించాల్సిన పంచాయతీరాజ్ డిఈ పనులు జరిగే చోటుకి వెళ్లిన దాఖలాలు లేవన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టర్లతో ఇంజనీర్లు కుమ్మక్కై నాణ్యతకు నామాలు పెట్టి నిబంధనలకు విరుద్ధంగా నాసిరకం పనులు చేస్తూ, చేతివాటం ప్రదర్శిస్తున్నారని, కేవలం, పర్సంటేజీలపైన మక్కువతో నాణ్యతను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారికి పర్సంటేజీలు ముట్టజెబుతే ఉన్నతాధికారులు తమ బిల్లులను త్వరగా మంజూరు చేస్తున్నట్లు సమాచారం. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన నాసిరకం పనులు జరగుతున్నాయని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నాణ్యతతో కూడిన సిసిరోడ్లను,సైడ్‌కాల్వలను వేయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


సిసి రోడ్డు నిర్మాణంలోనల్లమట్టితో పనులు, సిసిరోడ్డు కాల్వల నిర్మాణాలకు వాడుతున్న మట్టి

# ఘనంగా హిందూ సమ్మేళనం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నగరంలోని కందేరి వీధిలో హిందూ సమ్మేళనం హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్ష, కార్యదర్శులు తేనేటి ప్రసాద్, మణికంఠల అధ్యక్షతన ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సదన్‌స్కూల్ కరస్పాండెంట్ వెంకట రమణ, అఖిల భారతీయ నిత్య అన్నదాన



సమ్మేళనంలో మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్త జయసింహ

సత్రం సెక్రటరీ డా.వేణుగోపాల్‌లు హాజరయ్యారు. ముఖ్య వక్తలుగా ఈపూరి రాంప్రసాద డా.కర్నాటి చంద్రమౌళినిలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతూ భారత దేశానికి ఆత్మ, ప్రాణం హిందూ ధర్మం అని అలాంటి హిందూ సమాజాన్ని చైతన్యం చేసి, సమైక్య పరచి మన దేశాన్ని విశ్వగురువుగా నిర్మాణం చేయాలనే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) 1925లో ప్రారంభించబడిందన్నారు. కులాలు, ప్రాంతాలు, పార్టీలు వేరైనా మనమంతా హిందువులం అనే భావనతో జీవించినప్పుడే మన దేశాన్ని, ధర్మాన్ని, ఆలయాలను కాపాడుకోగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు చైతన్య, వికాస్, జయసింహ తదితరులు పాల్గొన్నారు.

# బాలల వైద్యంలో ఆధునిక విధానాలపై వైద్య సదస్సు

**విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి. నంద్యాల ఎంపి. డాక్టర్ బైరెడ్డి శబరి**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** స్థానిక మధుమణి ఆసుపత్రిలో ఐఎంఏ నంద్యాల శాఖ, హైదరాబాద్ రెయిన్ బో చిల్డ్రన్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో 'బాలల వైద్యంలో ఆధునిక విధానాలు' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ.. వైద్యులు నిరంతరం కొత్త చికిత్సా పద్ధతులపై పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. ఈ సదస్సులో హైదరాబాద్‌కు చెందిన మహిళా సూపర్ స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ విశాఖ, డాక్టర్ లీనాధ, డాక్టర్ అనుపమ, డాక్టర్ రమ్యలతో పాటు నంద్యాల వైద్యులు డాక్టర్ నయన్ బాబా ప్రసంగించారు. పిల్లల్లో వచ్చే నరాలు, మెదడు మరియు గ్రంథుల సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించారు.నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1 నుంచి మీ ఇంటికి..మీ డాక్టర్

**– వైద్యులు,నర్సులు, ఫార్మాసిస్టులు, డ్రైవర్ల పోస్టులకు ఆహ్వానం**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలోని గూడెలలో నివశిస్తున్న నిరుపేద చెంచు గిరిజన కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఇండియన్ రెడ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ డాక్టర్ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీకి చెందిన రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో నంద్యాల జిల్లాలో అమలు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ అధ్యక్షులైన గవర్నర్ చేతుల మీదుగా ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్టును జిల్లాలో రూ.1.20కోట్ల వ్యయంతో మూడు సంవత్సరాల పాటు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమం ద్వారా చెంచు కాలనీల్లో నివశిస్తున్న ప్రజలకు మొబైల్ హెల్త్ క్లినిక్స్ ద్వారా ఇంటి వద్దకే వైద్య సేవలు అందుతాయన్నారు. ఈ మొబైల్ హెల్త్ క్లినిక్ నిర్వహణ నిమిత్తం డాక్టర్, నర్స్, ఫార్మాసిస్ట్, డ్రైవర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.చింతల మోహన్‌రావు ఆధ్వర్యంలో నంద్యాల కల్పనా సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల మోహన్‌రావు మాట్లాడుతూ భారతదేశానికి దిక్సూచి కాంగ్రెస్ పార్టీ అన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసి దేశానికి స్వాతంత్రం సాధించి న వభారత నిర్మాణానికి పునాదులు వేసి అభివృద్ధి పదంలో నిలబెట్టిందని అన్నారు. ఇవాలా భారతదేశ చరిత్రను కాశాయ పార్టీ చెద పెరుగులు తొలుస్తున్నాయని అన్నారు. అనంతరం నంద్యాల పట్టణ ప్రముఖులు సమద్, అంబులేష్, సాంబశివుడులను ఘనంగా సన్మానించారు. సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మస్తాన్ ఖాన్, ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర సెక్రటరీ బాలకృష్ణ, మైనార్టి సీనియర్ నాయకులు అహ్మద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



# AP/TG TET, DSC స్పెషల్ బయాలజి




**1. క్రింది వాటిని జతపరచండి**
ఎ. ఆర్కిడ్ పత్రం 1) లూయీ పాశ్చర్
బి. ఓక్ బెరడు 2) ఫెలిస్ ఫాంటానా
సి. జంతు బాహ్యచర్మ ఉపకళాకణజాలం 3) ల్యూవెన్ హుక్
డి. కుంటలోని నీరు 4) రాబర్ట్ హుక్
5) రాబర్ట్ బ్రౌన్
1. ఎ-4, బి-5, సి-2, డి-3
2. ఎ-5, బి-4, సి-3, డి-1
3. ఎ-4, బి-5, సి-3, డి-2
4. ఎ-5, బి-4, సి-2, డి-3

**2. వ్యక్తిగత పరిశుభ్రత, రక్షిత మంచినీరు, మరిగించిన నీరు త్రాగటంను క్రింది ఏ వ్యాధి నివారణ పద్ధతులుగా ఉపయోగిస్తారు?**
1. స్వైన్ ఫ్లూ 2. క్షయ
3. టైఫాయిడ్, కలరా
4. గవదబిళ్ళలు, మశూచి

**3. వ్యాధి నిర్ధారణ కారణాలు, రోగ లక్షణాలు గురించి తెలిపే శాస్త్రం?**
1. ఆంత్రోపాలజీ 2. ఎంటమాలజీ
3. పెలియాంటాలజీ 4. పెథాలజీ

**4. ప్రతిరక్షకాలు లోపించిన రక్తవర్గం ఏది?**
1. 'బి' రక్తవర్గం 2. 'ఎ' రక్తవర్గం
3. 'ఎబి' రక్తవర్గం 4. 'ఓ' రక్తవర్గం

**5. మూత్రపిండాకార రక్షక కణాలను కల్గిన నిర్మాణం క్రింది కణజాలంలో కలదు?**
1. నాళికా కణజాలం
2. సంధాయక కణజాలం 3. త్వచ కణజాలం
4. నిలువ కణజాలం

**6. హాయ్! రైబోజోమ్‌ల్లో ఉత్పత్తి అయిన ప్రొటీన్లు మరియు ఇతర పదార్థాలు, నాలో కొంత మార్పుకు గురి అయిన తర్వాత ఇతర భాగాలకు సరఫరా చేయబడతాయి. ఇక్కడ నేను ఎవరు?**
1. అంతర్జీవ ద్రవ్యజాలం 2. రిక్తిక
3. కణద్రవ్యం 4. గాల్జీ సంక్లిష్టం

**7. ఉచ్ఛ్వాస, నిచ్ఛ్వాస ప్రక్రియలు ఈ సూత్రం ఆధారంగా జరుగుతాయి?**
1. బాహ్యద్రవాభిసరణ
2. అంతర ద్రవాభిసరణ 3. వ్యాపనం
4. వ్యతిరేక ద్రవాభిసరణ

**8. క్రింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?**
1. వేరుశెనగ-పత్తి 2. జీలకర్ర-పప్పుధాన్యాలు
3. చెరుకు-మిరప 4. పసుపు-సోయాబీన్

**9. క్రింది వాటిలో సరికాని జంట?**
ఎ. వరిలో కలుపు మొక్కలు - జీలుగ, తుంగ, గునుగు
బి. కూరగాయలు తోట - వంజ, ధారక, గరక
సి. మిరప, పత్తి - గోలుగుండ, బుదుతుంగ
1. ఎ,బి మరియు సి 2. ఎ మరియు బి
3. ఎ మరియు సి 4. బి మరియు సి

**10. క్రింది వాటిలో కేంద్రకయుత, కేంద్రక రహిత కణాలు వరుసగా............**
1. ఎర్రరక్త కణం, రక్తఫలకికలు
2. లింఫోసైట్స్, ఆర్‌బిసి
3. రక్తఫలకికలు, మెనోసైట్స్
4. బేసోఫిల్స్, న్యూట్రోఫిల్స్

**11. 2011 ఆర్థిక గణాంకాల ప్రకారం అత్యధికంగా పాలను ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రం?**
1. ఆంధ్రప్రదేశ్ 2. ఉత్తరప్రదేశ్
3. మధ్యప్రదేశ్ 4. హర్యానా

**12. వరికి 'ఒరైజా' అని నామకరణం చేసిన వారు?**
1. నెహిమియాగ్రూ 2. ష్లీడన్
3. లిన్నేయస్ 4. కెవిలియర్ స్మిత్

**13. క్రింది వాటిని జతపరచండి :**
ఎ. అనోకా 1. ఉప్పునీటి చేప
బి. మోసు 2. విదేశీ బాయిలర్ కోడి
సి. అసిల్ 3. మంచినీటి చేప
డి. మ్యాకరిల్స్ 4. దేశీయ బాయిలర్ కోడి
5. దేశీయ లేయర్ కోడి
6. విదేశీ లేయర్ కోడి
1. ఎ-2, బి-3, సి-5, డి-1
2. ఎ-2, బి-3, సి-4, డి-2
3. ఎ-2, బి-1, సి-4, డి-3
4. ఎ-2, బి-3, సి-4, డి-1




**14. వైరస్ వల్ల కలుగుతూ ఆడ క్యూలెక్స్ దోమ ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి?**
1. చికెన్ గున్యా 2. జపనీస్ ఎన్ సెఫలైటిస్
3. డెంగ్యూ 4. ఇన్‌ఫ్లూ ఎంజాంబి

**15. పొటాటో ఆస్మిస్ ప్రయోగంలో చక్కెర ద్రావణంను పెట్రిడిష్‌లో, నీటిని బంగాళదుంప పిట్ (గుంత)లో తీసుకున్నపుడు జరిగే ప్రక్రియ.........**
1. బాహ్య ద్రవాభిసరణ
2. అంతర ద్రవాభిసరణ
3. వ్యతిరేఖ ద్రవాభిసరణ
4. వ్యాపనం

**16. మొట్టమొదటి సంయుక్త సూక్ష్మదర్శిని తయారుచేసిన శాస్త్రవేత్త ......**
1. రాబర్ట్ హుక్ 2. లీవెన్ హుక్
3. లిన్నేయస్
4. జకారియస్ జాన్సన్

**17. సజీవ కణము బయట నిర్జీవులుగా, సజీవ కణము లోపల సజీవులుగా ప్రవర్తించే నిర్మాణాలు?**
1. బాక్టీరియా 2. హెల్మింథిస్ జీవులు
3. వైరస్ 4. శిలీంద్రాలు

**18. క్రింది వాటిలో సరికాని జత, జతులు**
ఎ. దీర్ఘకాల పంట - జొన్న, కందులు
బి. అల్పకాలపంట - పెసలు, మినుములు
సి. ఖరీఫ్ - బార్లీ, ధనియాలు
డి. తటస్థ కాల పంట - పత్తి

**19. క్రింది వాటిలో నత్రజనిని నిర్మాణ సంఘటనం (స్ట్రక్చరల్ కాంపోనెంట్) గా కలిగిలేని పదార్థం?**
1. ప్రొటీన్లు 2. కార్బోహైడ్రేట్‌లు
3. కేంద్రకామ్లాలు 4. పత్రహరితం

**20. క్రిమి సిద్ధాంతంను ప్రతిపాదించిన వారు?**
1. ష్లీడన్-ష్వాన్
2. యల్లా ప్రగడ సుబ్బారావు
3. లూయీ పాశ్చర్
4. లీవెన్ హుక్

**21. అల్పగాఢత గల ద్రావణంలో వృక్షకణంగాను, జంతుకణంను ఉంచగా?**
1. రెండూ మార్పు చెందవు
2. రెండు కృశించిపోతాయి.
3. వృక్షకణం పగలదు, జంతుకణం ఉబ్బి పగులును.
4. వృక్షకణం పగులుతుంది, జంతుకణం పగలదు.

**22. డయాలసిస్ యంత్రం ఈ సూత్రం ఆధారంగా పనిచేయును.**
1. బాహ్య ద్రవాభిసరణ
2. అంతర ద్రవాభిసరణ 3. వ్యాపనం
4. వ్యతిరేక ద్రవాభిసరణ

**23. క్రింది వానిలో సరికాని అంశం.....**
ఎ. కణద్రవ్యం సజాతీయ ద్రవపదార్థం
బి. కణంయొక్క పరిమాణంపైన విధులు ఆధారపడి ఉంటాయి.
సి. జీవియొక్క పరిమాణం ఆ జీవిలోని కణాల సంఖ్య మీద ఆధారపడి ఉంటుంది.
డి. ఏకకణ జీవులు మరణం లేని జీవులు
1. ఎ మాత్రమే 2. ఎ మరియు బి
3. బి మరియు డి 4. ఎ,సి మరియు డి

**24. క్రింది వాటిలో సరికాని జత, జాతులు**
ఎ. ప్రోటోజోవన్‌లు - మలేరియా, కాలా అజార్
బి. శిలీంద్రం - ఆంత్రాక్స్, ఎలిఫెంటాలసిస్
సి. బాక్టీరియా - కలరా, మలేరియా, టైఫాయిడ్
డి. వైరస్ - జలుబు, డెంగ్యూ, పోలియో
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి, డి

**25. నిశ్చితం (అసర్షన్(ఎ)) : శీతాకాలంలో యువకులు కంటే వృద్ధులు అధికంగా వణుకుతారు.**
**కారణం (రీజన్(ఆర్)) : చర్మం క్రింద అరియోలార్ కణజాలం క్రొవ్వును నిలువ చేసుకుంటుంది.**
1. ఎ మరియు ఆర్‌లు సరైనవి. ఆర్, ఎ కు సరి అయిన వివరణ
2. ఎ మరియు ఆర్‌లు సరైనవి. ఆర్, ఎ కు సరి అయిన వివరణ కాదు.
3. ఎ సరైనది ఆర్ సరైనది కాదు.
4. ఎ సరైనది కాదు ఆర్ సరి అయినది.

**జవాబులు :**
1)4, 2)3, 3)4, 4)3, 5)3, 6)4, 7)3, 8)2, 9)1, 10)2, 11)2, 12)3, 13)1, 14)2, 15)1, 16)4, 17)3, 18)3, 19)2, 20)3, 21)3, 22)3, 23)1, 24)2, 25)3



D. Sai Sree Reddy
Content Writer

# ఎకానమి APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి...)

**6. ప్రకటిత వ్యయాలు (ఎక్స్‌ప్లిసిట్ కాస్ట్స్) :**
ఉత్పత్తి ప్రక్రియలో ఉత్పత్తిదారుడు/ సంస్థ కొనుగోలు చేసిన లేదా అద్దెకు వినియోగించిన ఉత్పత్తి సాధనాలకు చెల్లించే ద్రవ్య వ్యయాలను / ప్రతిఫలాలను 'ప్రకటిత వ్యయాలు' అంటారు.

**7. అప్రకటిత వ్యయాలు (ఇంప్లిసిట్ కాస్ట్స్) :**
ఉత్పత్తి ప్రక్రియలో ఉత్పత్తిదారుని సొంత వనరులను (భూమి, జీవనం, మూలధనం) లేదా సేవలను (శ్రమ) ఉపయోగించినపుడు వాటికి కూడా మార్కెట్ ధర ప్రకారం ప్రతిఫలాలను చెల్లించి ఉత్పత్తి వ్యయాల క్రింద పరిగణించాలి. ఈ వ్యయాలను 'అప్రకటిత వ్యయాలు' అంటారు.

**8. ధర విచక్షణ :**
(ప్రైస్ డిస్క్రిమినేషన్) ఒకే యాజమాన్యం కింద ఉత్పత్తి అయినటువంటి ఒకే వస్తువును వివిధ వినియోగదారులకు వివిధ ధరలకు విక్రయించడాన్ని ధర విచక్షణ అంటారు. ఏకస్వామ్యదారుడు ఈ ధర విచక్షణ పాటిస్తాడు. ఈ ధర విచక్షణ వ్యక్తుల మధ్య గాని, ప్రాంతాల మధ్య గాని ఉపయోగాన్ని బట్టి గాని చేయవచ్చు.

ప్రాక్టీస్ బిట్స్

**1. సమతౌల్యత భావనను మొదట ఎపుడు ఉపయోగించారు?**
ఎ. 1600 బి. 1608 సి. 1610 డి. 1615

**2. సంస్థ సమతౌల్యం అంటే ఏమిటి?**
ఎ. ఒక సంస్థ గరిష్ట లాభాలు ఆర్జించే స్థితి బి. ఒక సంస్థ సామాన్య లాభాలు ఆర్జించే స్థితి
సి. ఒక సంస్థ నష్టాలు పొందే స్థితి
డి. ఒక పరిశ్రమ గరిష్టలాభాలు ఆర్జించే స్థితి.

**3. ఆర్థిక ఏజెంట్లు అంటే ఎవరు?**
ఎ. వినియోగదారులు బి. ఉత్పత్తిదారులు
సి. ప్రభుత్వం డి. పైవారందరూ

**4. సంక్షేమం ప్రధానంగా దేనిపై ఆధారపడుతుంది?**
ఎ. ప్రజల కోరికలపై బి. ప్రజల ఆదాయంపై
సి. సంపద ప్రజా పంపిణీపై డి. ఏదీకాదు

**5. వినియోగదారుని మిగులు భావనను మొదట ఎప్పుడు ఎవరు ప్రతిపాదించారు?**
ఎ. 1844-డ్యూపిట్ బి. 1850-ఎ.పి. పీగు
సి. 1861-మార్షల్ డి. 1814-హిక్స్

**6. తటస్థ సమతౌల్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినది ఎవరు?**
ఎ. మార్షల్ బి. వాల్రస్
సి. నాన్ హెయక్ డి. హిక్స్

**7. మార్షల్ సమతౌల్యాన్ని ఎన్ని రకాలుగా వర్గీకరించారు?**
ఎ. 2 బి. 3 సి. 4 డి. 5

**8. ఆర్థిక వ్యవస్థలో సమతౌల్యం అనేది ఒక ఆర్థిక చలాంకానికి సంబంధించినదైతే దానిని ఏమంటారు?**
ఎ. స్థిర సమతౌల్యం బి. అస్థిర సమతౌల్యం
సి. సమగ్ర సమతౌల్యం డి. పాక్షిక సమతౌల్యం.

**9. ఒక వస్తుసేవకు చెల్లించడానికి ఇష్టపడే ధరకు, వాస్తవంగా చెల్లించిన ధరకు గల తేడాను ఏమంటారు?**
ఎ. వినియోగదారుని వ్యయం
బి. వినియోగదారుని ఆదాయం
సి.వినియోగదారుని మిగులు
డి.వినియోగదారునినష్టం.

**జవాబులు :** 1)బి, 2)ఎ, 3)డి, 4)సి, 5)ఎ, 6)సి, 7)ఎ, 8)డి, 9)సి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

❍ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను సవాలు చేసి మరి 34 ఏళ్ళ భారత సంతతి యువకుడు న్యూయార్క్ మేయర్‌గా ఎన్నికయ్యారు. అతనెవరు?
జోహ్రాన్ మద్దానీ (ఈ పదవికి ఎన్నికైన తొలి దక్షిణాసియా వాసిగా రికార్డు)

❍ బీహార్‌లోని కతిహార్ జిల్లాలో ఉన్న గోగబీల్ సరస్సును రామ్‌సర్ సైట్‌గా ప్రకటించారు. దీంతో వీటి సంఖ్య భారత్‌లో 94కి చేరింది. ప్రపంచంలో 3వ స్థానంలో ఉంది. తొలి రెండు స్థానాల్లో ఉన్న దేశాలు ఏవి?
యుకె, మెక్సికో (ఆసియాలో అత్యధిక రామ్‌సర్ సైట్లు కలిగిన దేశం భారత్)

❍ గుజరాత్‌లోని ఐక్యతా విగ్రహం వద్ద రాజ్యాల మ్యూజియంను (నిర్మాణాన్ని) పిఎమ్ నరేంద్రమోడీ ప్రారంభించారు. రూ. 367 కోట్లతో వేర్వేరు ఇతివృత్తాలతో దీన్ని చేపడుతున్నారు. దీనికి ఏమని పేరు పెట్టారు?
మ్యూజియం ఆఫ్ రాయల్ కింగ్డమ్ (దీనిలో సంస్థానాల వైభవం, వారు చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ఉంటాయి.)

❍ వ్యవసాయ మరియు ప్రాసెస్ ఫుడ్ ప్రాజెక్టు ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా భారతదేశం ఏ దేశానికి 12 మెట్రిక్ టన్నుల ఫోర్టిసైడ్ రైస్ కెర్నల్‌ను ఎగుమతి చేసింది? కొస్టారికా

❍ కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖ మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సంయుక్తంగా విడుదల చేసిన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌లో తొలి ఐదు స్థానాల్లో నిలిచిన నగరాలు ఏవి?
పూణే, ముంబాయి, నాసిక్, అహ్మదాబాద్, భోపాల్

❍ భారత్‌తో పాటు ప్రపంచంలో శాంతి పరిరక్షణకు కృషి చేస్తున్న ఆధ్యాత్మికవేత్త గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్‌ని 2025 వరల్డ్ లీడర్ ఫర్ పీస్ & సెక్యూరిటీ అవార్డుతో సత్కరించినది ఎవరు?
బోస్టన్ గ్లోబల్ ఫోరం, ఏఐ వరల్డ్ సొసైటీ సంయుక్తంగా ప్రధానం చేసాయి.

❍ ఇటీవల (నవంబరు 02, 2025), ఇస్రో చేపట్టిన / ప్రయోగించిన ఉపగ్రహ ప్రయోగం విజయవంతం అయింది. ఉపగ్రహాల్లో సిఎమ్‌యస్3-03 అత్యంత బరువైన ఉపగ్రహంగా (4,410 కేజీలు) రికార్డు కెక్కింది. అయితే దీన్ని ఏ వాహక నౌక ద్వారా ప్రయోగించారు?
ఎల్‌విఎమ్3-ఎమ్5 (బహుబలి రాకెట్)

❍ రానున్న తరాన్ని పొగాకు దూరంగా ఉంచడానికి 2007 జనవరి 01 తర్వాత జన్మించిన వాళ్ళకు ఈ పదార్థాలను అమ్మడాన్ని నిషేదించిన దేశం ఏది?
మాల్దీవులు

❍ 23 ఏళ్ళ వయసుకే బిలియనీర్‌గా ఎదిగి మెటా అధిపతి మార్క్ జుకర్ బర్గ్ 2008లో సాధించిన రికార్డును ఇటీవల భారతీయ టెకీ యువకులు బ్రేక్ చేసారు. ఆ యువకులు ఎవరు?
బ్రెండన్ ఫూడీ, ఆదర్శ్ హిరేమత్, సూర్యమిథా (22 ఏళ్ళకే బిలియనీర్లుగా ఎదిగారు). రిక్రూట్‌మెంట్ స్టార్టప్ మెర్కర్ వ్యవస్థాపకులు.

❍ ఇటీవల స్వచ్ఛ సర్వేక్షణ్ 2025 రిపోర్ట్‌లో మనదేశంలోని టాప్ 10 మురికి నగరాల పేర్లు విడుదల చేసారు. అయితే ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన నగరం ఏది?
మధురై (4000 పట్టణాల్లో ఈ సర్వే జరిగింది)

❍ కూరగాయలు, పండ్లు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తులు, వాటి ఉపయోగాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్‌కి (తెలంగాణ) ప్రథమ బహుమతి లభించింది. ఇది ఎక్కడ ఎప్పుడు జరిగింది?
ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో అక్టోబరు 29 నుండి నవంబరు 02 వరకు జరిగిన రాష్ట్రీయ కృషి ప్రగతి ఉద్యాన్ ప్రదర్శనలో.

❍ ఇటీవల కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ విడుదల చేసిన కామిక్ పుస్తకం చోటాబీమ్ ఔర్ బడా బంద్ లక్ష్యం ఏమిటి?
పిల్లలు & సాధారణ ప్రజలలో జలవిద్యుత్ ప్రయోజనాలపై అవగాహన కల్పించడం.

❍ ఇటీవల వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎన్నికైన మొదటి దక్షిణాసియా అమెరికన్ మహిళ ఎవరు?
గజలా హష్మీ (61 సం.లు)

❍ జయ జయహే తెలంగాణ జనని జయకేతనం గీతం ఫిబ్రవరి 04న తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదించబడినది. ఈ గీత రచయిత ఇటీవల మరణించారు. ఆయన పేరేమిటి? ఆయన పొందిన అవార్డులేవి?
అందెశ్రీ, అసలు పేరు అందె ఎల్లయ్య. 1961లో రెబర్తి గ్రామంలో జన్మించారు. 2024లో ధాశరథి క్రిష్ణమాచార్య సాహిత్య పురస్కారం 2006లో ఉత్తమ గేయ రచయితగా నంది అవార్డు, 2014 ఫిబ్రవరి 01న అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ 'ప్రపంచ కవి' బిరుదుతో సత్కరించింది.

❍ పిల్లల మానసిక ఆరోగ్యం, అలాగే భద్రత కోసం 15 సం.ల తక్కువ వయస్సు ఉన్నవారు సోషల్ మీడియా వాడటం పై నిషేధాన్ని ప్రకటించిన దేశం ఏది?
డెన్మార్క్










❍ ఇటీవల ఏ రాష్ట్ర మంత్రివర్గం బహుభార్యత్వం నిషేధించే బిల్లుకు ఆమోదం తెల్పింది?
అస్సోం

❍ సవరించబడిన భారత్ నెట్ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా అమలు చేసిన రాష్ట్రం ఏది?
పంజాబ్ (దీని ఉద్దేశ్యం గ్రామ పంచాయితీలు, ఇళ్ళు వ్యవస్థలను ఈ-గవర్నెన్స్, ఈ-హెల్త్ వంటి విభాగాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించబడినది)

❍ భారత్-శ్రీలంక మధ్య మిత్ర శక్తి సైనిక విన్యాసం నవంబరు 10 నుండి 23 వరకు కొనసాగుతుంది. అయితే దీన్ని ఎక్కడ నిర్వహిస్తున్నారు? దీనిలో భారత్ తరుపున ఎవరు పాల్గొంటున్నారు?
కర్ణాటక బెలగావిలోని ఫారిన్ ట్రైనింగ్ నోడ్ వద్ద భారత్ తరుపున రాజ్‌పుత్ రెజిమెంట్ సైనికులు.

❍ అమెరికా చరిత్రలో అత్యధికకాలం (43రోజులు) కొనసాగిన ఆర్థిక షట్‌డౌన్ ముగిసింది. అయితే ఈ షట్‌డౌన్ కారణం ఏమిటి? (దేశ ప్రజలకు సబ్సిడీపై చవకైన వైద్య సేవలు అందించే విషయంలో అమెరికా పార్లమెంటులో డెమోక్రాట్లకు, రిపబ్లికన్లకు మధ్య కొనసాగిన ప్రతిష్టంభన)

❍ కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులు-2024లో జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగం కింద తొలిస్థానం దక్కించుకున్న రాష్ట్రం ఏది?
తెలంగాణ (ఈ కార్యక్రమం కింద తెలంగాణ మొత్తం 5,20,362 పనులు పూర్తి చేసింది. రెండు, 3 స్థానాల్లో ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్‌లు నిలిచాయి)

❍ ఏ రాష్ట్ర విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు కాలుష్యాన్ని తగ్గించేందుకు ఉత్తమమైన ప్రకృతిసిద్ధమైన గాలి శుద్ధీకరణంగా సాల్ చెట్టును గుర్తించారు?
హిమాచల్ ప్రదేశ్. సాల్‌చెట్టును అటవీ సంరక్షకుడుగా పిలుస్తారు.

❍ ఐక్యరాజ్యసమితి పర్యాటక రంగంకు తొలి మహిళా నాయకులుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
షేఖా నజర్ అల్ నోవైస్

❍ ఇక్షాక్ అనేది ఒక హైడ్రోగ్రాఫిక్ సర్వే నౌక. 2025 నవంబరు 06న కొచ్చిన్ నౌకా స్థావరంలో దీన్ని ప్రారంభించారు. అయితే దీన్ని నిర్మిచినది ఎవరు?
కోల్‌కత్తాలోని గార్డెన్ రిచ్‌షిప్ బిల్డర్స్ ఇంజనీర్ లిమిటెడ్

❍ ఇటీవల ప్రపంచ ఆక్వా కల్చర్ సదస్సు-2025 ఎక్కడ జరిగింది?
హైదరాబాద్ (తెలంగాణ)

❍ ఇటీవల ప్రధాని మోదీ భూటాన్ దేశంలో 1020 ఎమ్‌డబ్ల్యు సామర్థ్యంతో చేపట్టిన జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. దాని పేరేంటి?
పునత్సంగచ్చు-2 జలవిద్యుత్ ప్రాజెక్టు

❍ పట్టణ రవాణా మరియు పర్యాటకాన్ని మెరుగు పరచడం లక్ష్యంగా ఇటీవల భారతదేశం మొట్ట మొదటి నదీతీర టెర్మినల్ ఏ రాష్ట్రంలో ప్రారంభించబడింది? అస్సోం

❍ ప్రతి సం. నవంబరు 10న శాంతి అభివృద్ధికి శాస్త్ర విజ్ఞానపు రోజుగా నిర్వహిస్తారు. అయితే ఈ సంవత్సరం థీమ్ ఏమిటి?
విశ్వాసం-పరివర్తన-రేపటి రోజు

❍ పారిస్ కేంద్రంగా పనిచేసే యునెస్కో డైరెక్టర్ జనరల్‌గా ఇటీవల ఎవరు ఎన్నికైనారు? ఖలీద్ ఎల్-ఎనాని (ఈజిప్ట్)

❍ తెలుగుభాషా సాహిత్య, సంస్కృతికి విశిష్ట సేవ చేసిన వ్యక్తికి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ విశిష్ట పురస్కారాన్ని ప్రకటించింది. అతనెవరు?
డాక్టర్ రంగాచార్య

❍ ప్రసిద్ధ ట్రావెల్ వేదిక బుకింగ్.కామ్ ప్రకారం 2026 సంవత్సరానికి తప్పకుండా సందర్శించాల్సిన టాప్-10 ట్రెండింగ్ డెస్టినేషన్లలో ఒకటిగా నిలిచిన భారతీయ నగరం ఏది? కొచ్చిన్

❍ హురున్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం ప్రపంచంలో ఎక్కువమంది బిలియనీర్లు ఉన్న నగరాలు 2025లో తొలిస్థానంలో ఉన్న నగరం ఏది?
119మంది బిలియనీర్లతో మొదటి స్థానంలో ఉన్న నగరం న్యూయార్క్ , 2వ స్థానం లండన్-97 మంది 3వ స్థానం ముంబాయి-92 మంది

❍ 2025 బుకర్ ప్రైజ్ విజేతలుగా డేవిడ్ సలాయ్‌కా భాను ముష్తాక్ నిలిచారు. అయితే వీరి రచనలు ఏవి?
డేవిడ్ సలాయ్ రచన ఫ్లెష్
బ్రిటన్ - హంగారి రచయిత
భాను ముష్తాన్ (కన్నడ రచయిత్రి) - హర్ట్‌ల్యాంప్

❍ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇటీవల ఆరు రోజుల పాటు (నవంబరు 8 నుండి 13 వరకు) అంగోలా, బోట్స్‌వానా దేశాల పర్యటనకు వెళ్ళారు. అయితే భారత రాష్ట్రపతి బోట్స్‌వానాలో పర్యటించడం ఇది ఎన్నవసారి? మొదటిసారి.
(బోట్స్‌వానా అధ్యక్షుడు-డ్యుమా గిడియాన్ బోకో, అంగోలా అధ్యక్షుడు-జోవో మాన్యుయెల్)

❍ ఈజిప్టులోని కైరోలో జరిగిన ఐఎస్‌ఎస్‌ఎఫ్ ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో పురుషుల 10మీ. ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో సామ్రాట్ రాణా (భారత్) ఏ పతకాన్ని గెల్చుకున్నారు?
స్వర్ణపతకం

❍ భారతదేశపు మొట్టమొదటి పర్యావరణ అనుకూల ఎలక్ట్రిక్ రాకెట్ వాయుపుత్రను ప్రయోగించిన ప్రైవేట్ అంతరిక్ష సంస్థ ఏది? స్పేస్ కిడ్స్ ఇండియా

❍ ప్రతి సం.రం నవంబరు 12న పబ్లిక్ సర్వీస్ బ్రాడ్ కాస్టింగ్ రోజుగా నిర్వహిస్తారు. దీనికి కారణం ఏమిటి? న్యూఢిల్లీలోని బ్రాడ్ కాస్టింగ్ కార్యాలయాన్ని 1947 నవంబరు 12న మహాత్మాగాంధీ తొలి, చివరి సందర్శనను పురస్కరించుకొని

❍ భారతదేశానికి చెందిన ఏ సహకార సంస్థలను అత్యుత్తమ సహకార సంస్థలుగా బెల్జియంలోని బ్రసెల్స్ కేంద్రంగా పనిచేసే అంతర్జాతీయ సహకార కూటమి వెల్లడించింది?
అమూల్ & ఇఫ్కో

❍ ఎ సిక్స్ ఆఫ్ హ్యుమానిటీ - ఇండిపెండెంట్ ఇండియన్ డెవలప్‌మెంట్ ఒడిస్సీ పుస్తక రచయిత ఎవరు?
దివేష్ కపూర్ & అరవింద్ సుబ్రహ్మణియన్

❍ కాప్-30 సమావేశం బ్రెజిల్‌లోని బెలెంలో జరిగింది. ఈ సమావేశం ఏ తేదీలలో జరిగింది?
నవంబరు 10-21

❍ ఒడిశాకు చెందిన ప్రముఖ సైకత శిల్పి పద్మశ్రీ సుదర్శన్ పట్నాయక్ ఎక్కడ నిర్వహించిన ప్రఖ్యాత బలియాత్ర-2025లో భాగంగా రూపొందించిన 50 అడుగుల సైకత నావతో వరల్డ్ రికార్డు ఆఫ్ ఇండియాలో చోటు సంపాదించారు?
కటక్‌లో నిర్వహించిన

❍ 2025లో జాతీయ కార్టింగ్ ఛాంపియన్‌షిప్‌ని గెల్చిన మొదటి బాలికగా మరియు అతిపిన్న వయస్కురాలిగా నిలిచింది ఎవరు?
అర్థిగుప్తా

❍ గిరిజన కేంద్రీకృత జీనోమ్ సీక్వెన్సింగ్ ప్రాజెక్టును ప్రారంభించిన తొలి రాష్ట్రం ఏది? మహారాష్ట్ర

❍ పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన 47 దేశాల విదేశాంగ మంత్రులు రెండు రోజుల పాటు కీలక సమావేశాలు నిర్వహించారు. వీటికి భారత్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించడం విశేషం. ఈ సమావేశాలు ఏ దేశంలో జరిగాయి? కెనడా

❍ కేంద్ర జలశక్తి ప్రకటించిన ఆరో జాతీయ జల అవార్డులు-2024లో తెలంగాణ జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో ఎన్నో స్థానంలో నిలిచింది?
మొదటి స్థానం

❍ అమెరికా (ఒహియో)లో జరిగిన డెటన్ లిటరరీ పీస్ ప్రైజ్ 2025 కార్యక్రమంలో అద్భుతమైన సాహిత్య కృషికి గాను లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ఎవరు గెల్చుకున్నారు?
సల్మాన్ రష్డీ



కె. ప్రవీణ్ కుమార్,
కంటెంట్ రైటర్

సూర్య

సోమవారం| 29 డిసెంబరు 2025

# అవుకు రజకుల సమస్యలన్నీ పరిష్కరిస్తా

– మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి



మంత్రి బిసి జనార్ధన్ రెడ్డిని సన్మానిస్తున్న రజకులు

**అవుకు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అవుకులోని రజకుల సమస్యలన్నీ పరిష్కరించి వారి అభివృద్ధికి సహకరిస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు. అవుకు గ్రామానికి చెందిన రజక సంఘం వారు రాష్ట్ర ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి జనార్ధన్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించి తమ సమస్యలను ఆయనకు తెలిపారు. గత ప్రభుత్వంలో తమను కేవలం ఓటు బ్యాంకుగా భావించి సమస్యలను ఎవరు పరిష్కరించలేదని ఈ సందర్భంగా వారు మంత్రికి విన్నవించారు. తమకు దోబీఘాట్‌ల అవసరం ఉందని మంత్రికి వివరించగా ఆయన వారి అవసరాలను దగ్గరుండి పరిష్కరించాల్సిందిగా వెంకటరమణ నాయక్‌కు సూచించారు. దీంతో తమ సమస్యల పరిష్కారం పట్ల మంత్రి చూపిన ఆసక్తి పట్ల రజకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సమయంలో రాష్ట్ర గిరిజన అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ అరుణ్ నాయక్ రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలతో తయారు చేసిన నూతన క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, ఎల్లయ్య, మధు, గుల్లి, తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటలే మందుబాబులకు అడ్డా..

-ఆరు దాటిందంటే చాలు.. మందుబాబుల క్యూ.. -మందుబాబుల ఆగడాలకు అడ్డే లేదు

-మందుతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు హాస్పిటలే నిలయం

-హాస్పిటల్ కు కరువైన నైట్ వాచ్మెన్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుబాబులు త్రాగి పడేసిన ఖాళీ బాటిల్స్

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందు బాబుల ఆగడ లకు హద్దు అదుపు లేకుండా పోయిందని స్థానికులు పేర్కొన్నారు.ప్రజాల వైద్య సదుపాయాలకు వినియోగించాల్సిన ఆరోగ్య కేంద్రాన్ని మందు బాబులు అసాం ఘిక కార్యక్రమాలకు వినియోగిస్తున్నారని వీరి ఆగడలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని స్థానిక ప్రజలు పేర్కొన్నారు. సాయంత్రం ఆరు దాటిందంటే చాలు మందు బాబులు హాస్పిటల్ నే కేంద్రంగా చేసుకొని మద్యం సేవిస్తు నానా ఐరానా చేస్తూ చుట్టూ ప్రక్కల స్థానికులకు ఇబ్బంది కలిగిస్తూ అసౌకర్యం కలిగిస్తున్నారు.మద్యం సేవించిన పిదప మద్యం బాటిల్ పగులగొట్టి చెల్లా చేదురుగా పడేస్తున్నారని, మందు బాబుల ఆగడల పై గతంలోనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని వైద్య సిబ్బంది తెలిపారు. హాస్పిటల్‌కు నైట్ వచ్ మెన్ లేకపోవడం ప్రధాన సమస్యగా వైద్య సిబ్బంది తెలిపారు.వైద్య సిబ్బంది విధుల కు ఆటంకంగా మందు బాబుల ఆగడలు, వైద్య సిబ్బందికి రక్షణ కరువనే వాదన బలంగా వినిపిస్తున్న మాట అందుకు హాస్పిటల్ ను మందు బాబుల ఆగడాలనుండి రక్షణ కల్పించి ప్రజలకు నిరంతర వైద్య సేవలు కొనసాగించే విధంగా నైట్ వచ్ మెన్ కేటాయిం చి వైద్య సిబ్బందికి,స్థానిక ప్రజలకు రక్షణకల్పించాలని వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పేర్కొన్నారు.

## పేదల పాలిట వరం ముఖ్యమంత్రి సహాయ నిధి - మంత్రి బీసీ



చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**బనగానపల్లె, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధిరాష్ట్రంలో అనారోగ్యంతో బాధప డుతున్న నిరుపేదల పాలిట వరంగా మారిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 91 మంది లబ్ధిదారులకు రూ. 41,00,036 ఆర్థిక సహాయంను చెక్కుల రూపంలో మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.గత ఏడాదిన్నర కాలంలో బనగాన పల్లె నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి మరియు లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా 484 మంది లబ్ధిదారులకు రూ. 3,78,65,223 కోట్లు అందజేశామని మంత్రి తెలిపా రు.మొత్తంగా కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 3,20,65, 223 ఎల్ఓసి కింద రూ.58,00,000/- అందించామన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు త్వరితగతిన సాయం అందేలా తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇంకా ఎవరైనా కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన లబ్ధిదారులు ఉంటే.. వారికి తమ కార్యాలయ సిబ్బంది అన్ని విధాలుగా సహకరిస్తారని మంత్రి తెలియజేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ కొండంత భరోసానిస్తోందన్నారు. నిరుపేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల వెన్నంటి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నేడు రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలు నిలబెట్టిన ఘనత గౌరవ ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం అప్పుల వలలో చిక్కుకోకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందన్నారు.చెక్కుల పంపిణీ సందర్భంగా వైద్య సహాయం అందుకున్న రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని.. వారి యోగ క్షేమాలను మంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు.. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న బాధితులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, మంత్రికి, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# కార్యకర్తలే పార్టీకి పునాది..మంత్రి ఫరూక్



ఉత్తమ కార్యకర్తలకు ప్రతిభ అవార్డును అందజేస్తున్న మంత్రి ఫరూక్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్త ఒక అధినేతతో సమానమనివారి కృషితోనే పార్టీ పటిష్టంగా ఉందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. ఆదివారం నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఉత్తమ కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీ ప్రాణమని సాధారణ కార్యకర్తను కూడా గౌరవించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని మంత్రి ఫరూక్ అన్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే వారిని గుర్తించి గౌరవించుకోవడం మన బాధ్యత అన్నారు. ఈ క్రమంలోనే పార్టీ కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్యకర్తలను మంత్రి ఫరూక్ అభినందించి అవా ర్డులతో సత్కరించారు. సీఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలోని ఎన్‌డియే కూటమి ప్రభుత్వం గత 18నెలల్లో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చిందని ఆయన కొనియాడారు. సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకుని వెళ్లాలన్నారు. ప్రజల సమస్య లను తెలుసుకుంటూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. వైసీపీ పార్టీకి అభివృద్ధి కంటే శవ రాజకీయాలు చేయడమే వెన్నతో పెట్టిన విద్య అని మంత్రి విమర్శించారు. వైయస్ జగన్ తన ఐదేళ్ళ పాలనలో సొంత పార్టీ కార్యకర్తలను పట్టించుకోలేదని కాని టీడీపీ ఎప్పుడు కార్యకర్త సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సోషల్ మీడియా వేదికగా వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు. ఈసమావేశం లో నియోజకవర్గ ముఖ్య నాయకులు, గ్రామాల అధ్యక్షులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గోడ కూల్చివేత అసత్య ప్రచారం

మాజీ మున్సిపల్ కో..ఛైర్మెన్ టి.ఈ కేశన్న



**డోన్,మేజర్‌న్యూస్ :** డోన్ పట్టణ సమీపంలోని సాయిబాబా గుడి ఆలయ ప్రహరీ గోడను కూల్చివేశా రన్న ప్రచారంలో వాస్తవాలు లేవని భూమి యజమానులు ఆదివారం స్థానిక మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ టి.ఈ కేశన్న గౌడు,మహమ్మద్ షఫీ,సమీర్,మాలిక్ పటేల్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మా స్థలంలో ఎలాంటి ప్రహరీ గోడలు లేవని వారిని మా స్థలంలోనే నిర్మించుకున్నటువంటి వాటిని తొలగించుకున్నామా ని,సాయిబాబా గుడి ఆవరణంలో ఎక్కడ కూల్చలేదని అన్నారు.గత 23-12-2025న సుబ్బారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావే శంలో తీర్మాణం కంపౌండ్ వాల్ 60 అడుగుల వునుక భాగం ఉన్నటువంటిది సర్వే నెంబరు 311 టి.ఈ కేశన్నగౌడుకు సంబంధించిన 6 ఎకరాల స్థలంలో వెంచరు వేయడం జరిగింది.ఈ రస్తాకు సంబంధించిన విషయంలో కమిటీకి విన్నవించుకొని సాయిబాబా గుడి ఆలయ అభివృద్ధి కోసం రూ.15 లక్షలు ఇచ్చుటకు కమిటీ సభ్యులు ఒప్పుకొని తీర్మాణం చేసినట్లు వెల్లడించారు.గుడి ప్రాంగ ణంలో 60 అడుగుల గోడను తీసివేసి రస్తా ఏర్పాటుకు కమిటీ వారు అంగీకరించినట్లు తెలిపారు. దానికి సంబంధించిన కమిటీ 22-3-2026 తేదిలోపల రూ.5లక్షలు ఇచ్చే విధంగా కమిటీ సభ్యులు తీర్మానించినట్లు తెలిపారు.ఈ విషయాన్ని పక్కదోవ పట్టించి అసత్య ఆరోపణలు చేస్తూ..నియోజక వర్గ ఎమ్మెల్యే కోట్ల ఇంటికి రస్తా ఏర్పాటు కోసం అలయ ప్రహరీ గోడను తొలగించారని అనవసరంగా అధికారులకు ఫిర్యాదులు చేయడం తగదని వారన్నారు.బహిష్కరణ నేత అంటూ పలు పత్రిక ల్లో అనడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నామని టీడీపీ పార్టీ కోసం కష్టపడి కోట్ల కోసం అహర్నిశలు పని చేసి గెలిపించుకున్నామని గతంలో ఉన్న ఇంఛార్జీ టీడీపీ పార్టీ నుండి సస్పెండ్ చేస్తే యువగళం పాదయాత్రలో ఉన్న మంత్రి నారా లోకేష్ వద్దకు వెళ్లి వివరణ కోరగా మీకు ఎలాంటి ఇబ్బంది లేదు.. పార్టీ కోసం పని చేయండి ఎల్లప్పుడు మీకు అండగా ఉంటామని బరోసా ఇచ్చినట్లు తెలిపారు.పార్టీ బహిష్కరణ నేత అయితే పార్టీ అధిష్టానం నా సోదరునికి టీడీపీ పట్టణ అధ్యక్షుడిగా నిర్ణయించడం మం చిదే కదా అని అలాంటి విషయాలను పక్కదోవ పట్టించేందుకే ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారిని ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌యాదవ్, రాముగౌడు, గోశనపల్లి మాజీ సర్పంచ్ శ్రీరాములు ,కొచ్చెరువు అశోక్,దేవరకొండ మనోహర్‌గౌడు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బందిని ఉత్సాహ పరిచేందుకే క్రీడలు

:- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఏపిఎస్‌పి కమాండెంట్ దీపిక పాటిల్



విన్నర్ జట్టుతో కమాండెంట్ దీపిక పాటిల్



రన్నర్ జట్టుతో ఎస్పీ విక్రాంత్ పాటిల్, దీపిక పాటిల్



క్రికెట్ ఆడుతున్న జిల్లా ఎస్పీ

**కర్నూలు క్రైం,మేజర్‌న్యూస్ :** పోలీస్ సిబ్బందిని ఉత్సాహ పరిచేందుకే క్రీడలు ఆడించడం జరుగు తుందని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఏపిఎస్‌పి 2వ బెటాలియన్ కమాండెంట్ దీపిక పాటిల్‌లు అన్నారు. ఆదివారం దీపిక పాటిల్ ఏపిఎస్‌పి 2వ బెటాలియన్‌లో కమాండెంట్ జట్టుకు కెప్టెన్‌గా, సివిల్ పోలీసులకు విక్రాంత్ పాటిల్ కెప్టెన్‌గా వ్యవహరించి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ఆడారు. ఈ మ్యాచ్‌లో విన్నర్‌గా ఏపిఎస్‌పి 2వ బెటాలియన్ పోలీసు జట్టు, రన్నర్‌ప్‌గా సివిల్ పోలీసు జట్టు నిలిచాయి.ఈసందర్భంగావారు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం విధుల్లో ఉండే సిబ్బందికి క్రీడలు ఫిట్‌నెస్‌తో ఉండడానికి మానసిక నూతనో త్సాహాన్ని ఇస్తాయన్నారు. క్రీడలు శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి దోహదపడతాయ న్నారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలన్నా రు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, అసిస్టెంట్ కమాండెంట్లు ఎస్ఎం బాషా, సుధాకర్ రెడ్డి, వెంకట రమణ, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, సివిల్ ఏఆర్, ఏపిఎస్‌పి, ఎస్‌డిఆర్ఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.